తలదించుకు బతుకుతావ తలఎత్తుకు తిరగలేవ తలరాతను మార్చుకోవ సిగ్గనేదిలేదా..

ఒకడిగ నువు పుట్టలేద ఒకడిగ నువు చచ్చిపోవ ఒకడిగ పోరాడలేవ నిద్రలేచిరారా....

నీవోటుని నీ వేటుకే వాడుతుంటే వింతగా జుట్టుపట్టి రచ్చకీడ్చి నిలదీయవ నేరుగా

ఉడుకెత్తిన నెత్తురే ఒక నిప్పుటేరులాగ కదలిరా...కదలిరా..కదలిరా..పనైపోద్ది పనైపోద్ది పనైపోద్ది రారా..

నీఇంటి చూరు విరిగి మీద పడకముందే నీగుండెలచప్పుడు నిను ఛీకొట్టకముందే కదల్రా కదల్రా కదల్రాఒరే...

దేహానికి హాని అంటే వైద్యమిచ్చుకోవ దేశానికి జబ్బు చేస్తే నీళ్ళు నములుతావ కదల్రా కదల్రా కదల్రా ఒరే...

తొలిమనిషెపుడొక్కడేగా తొలిఅడుగెపుడూ ఒంటరేగా తుడిపోరుకు సిద్ధమైన తోలివాడిగ రారా...

బిగిపట్టిన పిడికిలయ్యి పోటెత్తిన సంద్రమయ్యి నడినెత్తిన సూర్యుడయ్యి ఉద్యమించి లేరా....

పోరాడని ప్రాణముంటే అది ప్రాణమే కాదట ఊపిరినే ఒలగబోసి ఎగరెయ్యర బావుటా..

ఖన ఖన ఖన ప్రతికనమున జనగణమన గీతమయ్యిరా..కదలిరా..కదలిరా..కదలిరా..

పనైపోద్ది పనైపోద్దిపనైపోద్ది రారా..



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org